ప్రశ్నించడం కోసం...?
RNI NO. TELTEL/2023/90455
# మన ప్రజాప్రతినిధి
తెలుగు దిన పత్రిక
ప్రజా ప్రతినిధి NEWS టీ.వి
ఎడిటర్: జి. శ్రీనివాస్ సంపటి : 3 సంచిక :140 సోమవారం మార్చి 16 2026, పేజీలు - 4 వేల : 2/-
epaper.manaprajaprathinidhi.com
PUBLISHED FROM: TELANGANA /ANDHRAPRADESH

## సరిహద్దుల్లో సమర శంఖం...

●డ్రోన్ల నిఘాలో సరిహద్దులు..
●స్వదేశీ అస్త్రాలతో భారత్ పహారా!
●భారత్-చైనా వాస్తవాధీన రేఖ వెంబడి పెరిగిన డ్రోన్ల నిఘా మరియు సైనిక మోహరింపు
●రక్షణ రంగంలో స్వయం సమృద్ధి
●సరిహద్దులకు చేరుకున్న స్వదేశీ క్షిపణులు మరియు తేజస్ యుద్ధ విమానాలు






న్యూఢిల్లీ, మార్చి 15 (మనప్రజాప్రతినిధి): భారత సరిహద్దుల్లో ఉద్రిక్తతలు మరోసారి చర్చనీయాంశంగా మారాయి. ముఖ్యంగా తూర్పు లడఖ్ నుంచి అరుణాచల్ ప్రదేశ్ వరకు ఉన్న వాస్తవాధీన రేఖ వెంబడి చైనా తన సైనిక కార్యకలాపాలను ముమ్మరం చేయడంతో భారత రక్షణ శాఖ అత్యంత అప్రమత్తమైంది. సరిహద్దుల్లో చైనా డ్రోన్ల సంచారం పెరగడాన్ని గుర్తించిన భారత సైన్యం, ప్రతిగా అత్యాధునిక నిఘా వ్యవస్థలను రంగంలోకి దించింది. హిమాలయ పర్వత శ్రేణుల్లో శత్రువుల కదలికలను ఎప్పటికప్పుడు పసిగట్టేందుకు అత్యాధునిక సెన్సార్లు మరియు లాంగ్ రేంజ్ కెమెరాలను అమర్చారు. గాలిలో నిరంతరం పహారా కాసే డ్రోన్లతో పాటు, గడ్డకట్టే చలిలోనూ విధులు నిర్వహించగలిగే ప్రత్యేక దళాలను సరిహద్దు పోస్టుల వద్ద అదనంగా మోహరించారు. భారత్ తన సార్వభౌమత్వాన్ని కాపాడుకోవడంలో ఎట్టి పరిస్థితుల్లోనూ వెనక్కి తగ్గబోదని రక్షణ శాఖ స్పష్టమైన సంకేతాలను పంపింది. మరోవైపు, పాకిస్థాన్ సరిహద్దుల్లో డ్రోన్ల ద్వారా జరుగుతున్న ఆయుధాల సరఫరా మరియు మాదక ద్రవ్యాల చొరబాట్లను అడ్డుకునేందుకు సరిహద్దు భద్రతా దళం (బీఎస్ఎఫ్) కొత్త వ్యూహాలను అమలు చేస్తోంది. జమ్మూ కాశ్మీర్ మరియు పంజాబ్ సరిహద్దుల్లో శత్రువుల డ్రోన్లను గాలిలోనే కూల్చివేసే 'యాంటీ డ్రోన్ టెక్నాలజీ'ని భారీగా మొహరించారు. గత కొన్ని నెలలుగా సరిహద్దు దాటి వస్తున్న డ్రోన్ల సంఖ్య పెరగడంతో, అధునాతన రాడార్ వ్యవస్థల ద్వారా వాటిని గుర్తించి జామ్ చేసే సాంకేతికతను భారత్ స్వయంగా అభివృద్ధి చేసుకుంది. సరిహద్దు గ్రామాల ప్రజలను కూడా చైతన్యపరుస్తూ, అనుమానాస్పద కదలికలు కనిపిస్తే వెంటనే సమాచారం అందించేలా యంత్రాంగం చర్యలు తీసుకుంటోంది. ఉగ్రవాద మూకల చొరబాటు ప్రయత్నాలను అడ్డుకోవడంలో భారత సైన్యం కఠినంగా వ్యవహరిస్తోంది, దీనివల్ల సరిహద్దు ప్రాంతాల్లో భద్రత మరింత పటిష్టమైంది. రక్షణ రంగంలో 'ఆత్మనిర్భర భారత్' నినాదం ఇప్పుడు సరిహద్దుల్లో ప్రత్యక్షంగా కనిపిస్తోంది. గతంలో విదేశాల నుంచి దిగుమతి చేసుకున్న ఆయుధాలపై ఆధారపడిన భారత్, ఇప్పుడు స్వదేశీ పరిజ్ఞానంతో తయారైన యుద్ధ ట్యాంకులు, క్షిపణులు మరియు తుపాకులను సరిహద్దులకు తరలిస్తోంది. ముఖ్యంగా 'ప్రచండ్' లైట్ కాంబాట్ హెలికాప్టర్లు మరియు 'తేజస్' యుద్ధ విమానాలు సరిహద్దు రక్షణలో కీలక పాత్ర పోషిస్తున్నాయి. హిమాలయాల వంటి ఎత్తైన ప్రదేశాల్లో సులభంగా ల్యాండ్ అవ్వగలిగే మరియు శత్రువుల బేస్‌లను ఖచ్చితత్వంతో ధ్వంసం చేయగలిగే సామర్థ్యం ఈ స్వదేశీ ఆయుధాలకు ఉంది. రక్షణ పరిశోధన అభివృద్ధి సంస్థ రూపొందించిన సరికొత్త 'అగ్ని' క్షిపణులు మరియు 'పినాక' రాకెట్ లాంచర్లు ఇప్పుడు భారత సైన్యం అమ్ములపొదిలో ప్రధానాస్త్రాలుగా మారాయి. ఇవి శత్రువులకు గట్టి హెచ్చరికగా నిలుస్తున్నాయి. సరిహద్దుల్లో కేవలం సైనిక మోహరింపు మాత్రమే కాకుండా, మౌలిక సదుపాయాల కల్పనలో భారత్ వేగంగా దూసుకుపోతోంది. సరిహద్దు ప్రాంతాలను కలిపే రహదారులు, వంతెనలు మరియు వ్యూహాత్మక సొరంగాలు యుద్ధ ప్రాతిపదికన నిర్మించబడుతున్నాయి. బోర్డర్ రోడ్స్ ఆర్గనైజేషన్ ప్రతికూల వాతావరణంలోనూ అద్భుతమైన ఇంజనీరింగ్ నైపుణ్యంతో నిర్మిస్తున్న ఈ రహదారుల వల్ల సైన్యం మరియు యుద్ధ సామగ్రిని అతి తక్కువ సమయంలో సరిహద్దులకు చేరవేసే అవకాశం ఏర్పడింది. ఇది చైనాకు ఆందోళన కలిగిస్తున్నప్పటికీ, భారత్ తన భద్రత కోసం ఈ నిర్మాణాలను అత్యవసరంగా భావిస్తోంది. సరిహద్దు గ్రామాల్లో నివసించే ప్రజలకు కనీస వసతులు కల్పించడం ద్వారా వారిని కూడా దేశ రక్షణలో భాగస్వాములను చేస్తోంది. ఈ వ్యూహాత్మక నిర్మాణాలు రాబోయే కాలంలో భారత రక్షణ కవచాలుగా మారనున్నాయి. రక్షణ శాఖ తాజా ప్రకటన ప్రకారం, రాబోయే ఐదేళ్లలో సరిహద్దు భద్రతను పూర్తిగా డిజిటలైజ్ చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నారు. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ఆధారిత నిఘా కెమెరాలు శత్రువుల కదలికలను స్వయంచాలకంగా గుర్తించి కంట్రోల్ రూమ్‌కు సమాచారం అందిస్తాయి. దీనివల్ల మానవ తప్పిదాలకు అవకాశం లేకుండా భద్రతను పర్యవేక్షించవచ్చు. అంతర్జాతీయ సరిహద్దుల వెంబడి శాంతిని కోరుకుంటున్నప్పటికీ, ఏ విధమైన దుశ్చర్యలనైనా తిప్పికొట్టేందుకు భారత సైన్యం సర్వసన్నద్ధంగా ఉంది. ప్రపంచ వేదికపై భారత్ తన రక్షణ సామర్థ్యాన్ని చాటుకుంటూనే, పొరుగు దేశాలతో ఉన్న వివాదాలను చర్చల ద్వారా పరిష్కరించుకోవడానికి మొగ్గు చూపుతోంది. అయితే, దేశ రక్షణ విషయంలో మాత్రం ఎటువంటి రాజీ పడే ప్రసక్తే లేదని కేంద్ర ప్రభుత్వం స్పష్టం చేస్తోంది. భారతీయులందరిలో స్ఫూర్తిని నింపుతూ సరిహద్దులో మన జవాన్లు కంటికి రెప్పలా కాపలా కాస్తున్నారు.

## 29 లక్షతో సీసీ రోడ్లకు శంకుస్థాపన
### ఎమ్మెల్యే చింత ప్రభాకర్



- ముబారక్‌పూర్ఏ రూ. 7 లక్షలు
- వెల్టూర్ రూ. 8 లక్షలు
- కొనాపూర్ రూ. 8 లక్షలు
- నాగసన్‌పల్లి రూ. 6 లక్షలు



సదాశివపేట మార్చి 15 (మన ప్రజాప్రతినిధి): సదాశివపేట మండలం లోని ముబారక్‌పూర్ఏ, వెల్టూర్, కొనాపూర్, నాగసన్‌పల్లి గ్రామాల్లో మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం ( ఎన్ఆర్ఈజీఎస్ ) నిధుల ద్వారా చేపట్టనున్న సీసీ రోడ్డు నిర్మాణ పనులకు సంగారెడ్డి ఎమ్మెల్యే చింత ప్రభాకర్ శంకుస్థాపన చేశారు. గ్రామాల అభివృద్ధికి ఈ రోడ్లు ఎంతో ఉపయోగపడతాయని ఆయన తెలిపారు. పనులు ప్రారంభమైన గ్రామాల వివరాలు: ఈ సందర్భంగా గ్రామస్తులు ఎమ్మెల్యే చింత ప్రభాకర్ కి డప్పు చప్పులతో ఘన స్వాగతం పలికారు. పెద్ద సంఖ్యలో గ్రామ ప్రజలు, పార్టీ నాయకులు కార్యక్రమానికి హాజరై తమ ఆనందాన్ని వ్యక్తం చేశారు. అనంతరం కొనాపూర్ గ్రామానికి చెందిన వార్డ్ సభ్యులు ఆశం, ఆదిల్ ఇద్దరూ గ్రామ సర్పంచ్ అనిల్ రెడ్డి ఆధ్వర్యంలో సంగారెడ్డి ఎమ్మెల్యే చింత ప్రభాకర్ నాయకత్వంలో పనిచేయాలని నిర్ణయించుకొని బీఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే చింత ప్రభాకర్ వారికి పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, ఎన్నికల వరకు మాత్రమే పార్టీలు, రాజకీయాలు ఉంటాయని, ఆ తర్వాత ప్రజలు గెలిపించిన ప్రతినిధులు ప్రజల నమ్మకాన్ని నిలబెట్టుకోవాలని అన్నారు. సర్పంచులు ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉండి గ్రామాల అభివృద్ధి, ప్రజల సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని సూచించారు. అలాగే ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేయడంలో విఫలమైందని విమర్శించారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన అనేక వాగ్దానాలు ఇప్పటికీ అమలు కాలేదని అన్నారు. ఉచిత హామీలు, పెద్ద పెద్ద వాగ్దానాలు చేసి ప్రజలను నమ్మించి కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిందని, కానీ ప్రస్తుతం ఏ వర్గాల ప్రజలు కూడా సంతోషంగా లేరని వ్యాఖ్యానించారు. రాబోయే రోజుల్లో ప్రజల ఆశీర్వాదంతో మళ్లీ బీఆర్ఎస్ పార్టీ అధికారంలోకి వస్తుందని ఎమ్మెల్యే చింత ప్రభాకర్ విశ్వాసం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో పాల్గొన్న వారిలో మండల పార్టీ అధ్యక్షులు పెద్దగొల్ల ఆంజనేయులు మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ గడిల సుధీర్ రెడ్డి, మాజీ రైతు సమన్వయ సమితి అధ్యక్షులు అమరేందర్ రెడ్డి, మాజీ ఎంపీటీసీ సత్యనారాయణ ,ఏఈ కోటేశ్వరరావు, ముబారక్ పూర్ సర్పంచ్ నవీన్ కుమార్, కోనాపూర్ సర్పంచ్ అనిల్ రెడ్డి, వెల్టూర్ సర్పంచ్ తోట కిష్టయ్య, నాగ్సన్పల్లి సర్పంచ్ రవికుమార్ బబ్బిలిగామా సర్పంచ్ కిష్టారెడ్డి, మాజీ సర్పంచ్లు లక్ష్మారెడ్డి, శేఖర్ ,నల్లల కుమార్ ,గడ్డమిది సత్యనారాయణ ,దశరథ్ మాణిక్ రెడ్డి , శ్రీనివాస్ మాజీ ఎంపిటిసిలు శివకుమార్ రాములు నాయకులు శంభు ప్రసాద్ ,హుస్సేన్, శివకుమార్ ,రాందాస్ ,పండరి ,దేవయ్య సంతోష్ జాఫర్ అంజయ్య వినోద్ ఆంజనేయులు ,రవికుమార్ ,జాఫర్ ఆయాగ్రామల ఉప సర్పంచ్లు వార్డు మెంబర్లు కార్యకర్తలు పాల్గొన్నారు

## తమ సొంత ఇంటి కల నెరవేరుతుంది



సదాశివపేట మార్చు 15 ( మన ప్రజాప్రతినిధి): ఆదివారం రోజు అంకెనపల్లి గ్రామంలో కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ప్రతిష్టత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇండ్లు పథకం ద్వారా ఇల్లు లేని ప్రతి ఒక్కరికి తమ సొంత ఇంటి కల నెరవేరుతుంది, ఈ పథకంలో భాగంగా బంటు సరస్వతి నరేష్ సొంత ఇల్లు కట్టుకొని నూతన గృహప్రవేశం చేయడం జరిగింది. లబ్ధిదారులు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వానికి ధన్యవాదములు చెప్పడం జరిగింది. ఈ కార్యక్రమం లో సదశివపేట మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కంది కృష్ణ , మండల అధ్యక్షులు సిద్ధన్న , మండల సర్పంచుల ఫోరం అధ్యక్షులు శ్రీనివాస్ , సర్పంచుల ఫోరం జనరల్ సెక్రటరీ మల్లికార్జున్ , ఎంఆర్ఎఫ్ కేపీస్ యూనియన్ అధ్యక్షులు గొల్ల చంద్రశేఖర్ అన్నగారు, ఉపాధ్యక్షులు విట్టల్ ,గ్రామ నాయకులు దావీద్, సంగమేశ్వర్, నర్సింలు , వీరన్న , చెంద్రప్ప , సంగన్న, అవినాష్, ప్రవీణ్, శేఖర్, రమేష్, మల్లేశం గ్రామస్థులు తదితరులు పాల్గొనడం జరిగింది.

## నయాబ్ కాలనీలో ఇఫ్తార్ విందు

సదాశివపేట మార్చి 15 (మనప్రజాప్రతినిధి ): నయాబ్ వెంచర్ అధినేత డాక్టర్ వాజిద్ ఆధ్వర్యంలో సదాశివపేట పరిధిలోని మజీద్ అన్వర్ సాహ నయాబ్ కాలనీలో ఇఫ్తార్ విందు ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య





అతిథులుగా డాక్టర్ శ్రీనివాస్ ను ఆహ్వానించారు. ఈ సందర్భంగా డాక్టర్ వాజిద్ మాట్లాడుతూ రంజాన్ మాసం ముస్లింలకు అతి పవిత్రమైనదని, అంతేగాక హిందూ ముస్లింలు బాహి బాహీగా కలిసి ఉండాలని ఉద్దేశంతోనే ఈ ఇఫ్తార్ విందులు ఒకరికొకరు ఇచ్చుకోవడం జరుగుతుందన్నారు. ప్రతి ఒక్కరి పైన అల్లా ఆశీస్సులు ఉండాలని కోరుకోవడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో నవాబ్, అంజిరెడ్డి, నాగరాజ్, మంగలి రాజు తదితరులు పాల్గొన్నారు

## మల్లన్నసాగర్ కాలువ నుండి మా గ్రామాలకు నీళ్లు అందించండి

మన ప్రజా ప్రతినిధి తెలుగు దిన పత్రిక మెదక్ జిల్లా చేగుంట మార్చ్ 15,: దుబ్బాక నియోజవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జీ చెరుకు శ్రీనివాస్ రెడ్డి ని మర్యాదపూర్వకంగా కలిసినా చేగుంట పలు గ్రామల సర్పంచ్ లు ,వారి గ్రామ సమస్యలు,గ్రామాల అభివృద్ధి కొరకు నిధులను . అలాగే మల్లన సాగర్ నుంచి శంకరంపేట కెనాల్ ద్వారా వెళ్తున్న నీటిని ఇందుప్రియల్ గ్రామం వద్ద నుంచి కాసానపల్లి ,పోతంపల్లి,పోతన శేట్టిపల్లి, చెట్లతిమ్మాయిపల్లి,చుట్టుపక్కగ్రామాలకు మీదుగా నీరు




వచ్చే విధంగా చూడాలని కోరారు , ఈ కార్యక్రమం లో చేగుంట ఎఎంసి ఛైర్మెన్ తాడేం వెంగళరావు,చేగుంట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వడ్ల నవీన్ కుమార్, అప్పాల శేఖర్, కసాన్ పల్లి గ్రామ సర్పంచ్ భిక్య నాయక్, పోతంపల్లి గ్రామ సర్పంచ్ మాధవ రెడ్డి,పోతన శేట్టిపల్లి గ్రామ సర్పంచ్ ప్రశాంత్, చెట్లతిమ్మాయిపల్లి గ్రామ సర్పంచ్ హంశి మనోహర్,నడిమి తండా గ్రామ సర్పంచ్ కేతవత్ రాములు,పెద్ద శివనూర్ గ్రామ సర్పంచ్ నర్సింలు,తదితరులు పాల్గొన్నారు.

# దుబ్బాక కాంగ్రెస్ ఇంచార్జీ చెరుకు శ్రీనివాస్ రెడ్డిని కలిసిన సర్పంచులు
## గ్రామ సమస్యలు, అభివృద్ధి పనులపై చర్చ



(మనప్రజాప్రతిని మార్చి 15):దుబ్బాక నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జీ చెరుకు శ్రీనివాస్ రెడ్డిను పలు గ్రామాల సర్పంచులు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా తమ గ్రామాల సమస్యలు, అభివృద్ధి పనుల గురించి ఆయనకు వివరించారు.అలాగే మల్లన్నసాగర్ నుంచి శంకరంపేట కెనాల్ ద్వారా వెళ్తున్న నీటిని ఇందుప్రియల్ గ్రామం వద్ద నుంచి కసంపల్లి, పోతంపల్లి, పోతన శెట్టిపల్లి, చెట్లతిమ్మాయిపల్లి తదితర గ్రామాలకు చేరే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ విషయాన్ని జిల్లా ఇంచార్జీ మంత్రి దృష్టికి తీసుకెళ్లి గ్రామాల అభివృద్ధి నిధులు మంజూరు చేయాలని విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో చేగుంట ఎఎంసీ ఛైర్మన్ తాడేం వెంగళరావు, చేగుంట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు వడ్ల నవీన్ కుమార్, అప్పాల శేఖర్, కసంపల్లి సర్పంచ్ భిక్య నాయక్, పోతంపల్లి సర్పంచ్ మాధవ రెడ్డి, పోతన శెట్టిపల్లి సర్పంచ్ ప్రశాంత్, చెట్లతిమ్మాయిపల్లి సర్పంచ్ హంశి మనోహర్, నడిమి తండా సర్పంచ్ కేతవత్ రాములు, పెద్ద శివనూర్ సర్పంచ్ నర్సింలు తదితరులు పాల్గొన్నారు

# మన ప్రజాప్రతినిధి' క్యాలెండర్‌ను ఆవిష్కరించిన సర్పంచ్ జలగం అరవింద్ రావు




రాజన్న సిరిసిల్ల, మార్చి 15 (మన ప్రజాప్రతినిధి):సమాజ శ్రేయస్సు కోసం వార్తా సంస్థలు నిరంతరం కృషి చేయాలని, ప్రజల సమస్యలను వెలుగులోకి తీసుకురావడంలో పత్రికలు కీలక పాత్ర పోషించాలని సర్పంచ్ జలగం అరవింద్ రావు అన్నారు. ఆదివారం రాజన్న సిరిసిల్ల జిల్లాలో 'మన ప్రజాప్రతినిధి' పత్రిక మరియు టీవీ ఛానల్ యొక్క నూతన సంవత్సర క్యాలెండర్‌ను ఆయన ఘనంగా ఆవిష్కరించారు.బాధ్యతాయుతమైన జర్నలిజం అవసరంఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ.. 'మన ప్రజాప్రతినిధి' పత్రిక నిరంతరం ప్రజా పక్షాన నిలుస్తూ, బాధ్యతాయుతమైన జర్నలిజం సాగిస్తోందని కొనియాడారు. సామాజిక బాధ్యతతో పనిచేసే పత్రికలు, టీవీ ఛానళ్లకు ఎల్లప్పుడూ ఆదరణ ఉంటుందని తెలిపారు. తన చేతుల మీదుగా ఈ క్యాలెండర్‌ను విడుదల చేయడం సంతోషంగా ఉందని పేర్కొంటూ, భవిష్యత్తులో ఈ సంస్థ మరిన్ని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు. పత్రికా అభివృద్ధికి తన వంతు సహకారం ఎల్లప్పుడూ ఉంటుందని ఆయన భరోసా ఇచ్చారు.పాల్గొన్న ప్రతినిధులు:ఈ కార్యక్రమంలో 'మన ప్రజాప్రతినిధి' జిల్లా స్టాఫ్ రిపోర్టర్ పులి మల్లేశం, సిరిసిల్ల టౌన్ రిపోర్టర్ శ్రీనివాస్, వివిధ వార్డు సభ్యులు మరియు ఇతర ప్రతినిధులు పాల్గొన్నారు.

# ప్రేమకు కుటుంబం వ్యతిరేకం....జంట హత్య

**-ప్రేమ సంబంధం అంగీకరించని కుటుంబ సభ్యులు**
**-గొంతు నొక్కి హత్య చేసి బావిలో పడేసిన ఘటన**
**-నెల రోజుల తర్వాత వెలుగులోకి వచ్చిన దారుణం**




అహ్మదాబాద్, మార్చి 15 (మనప్రజాప్రతినిధి): గుజరాత్ రాష్ట్రంలో ప్రేమించిన జంటను యువతి కుటుంబ సభ్యులే హత్య చేసిన దారుణ ఘటన వెలుగులోకి వచ్చింది. ప్రేమ సంబంధాన్ని అంగీకరించని కుటుంబ సభ్యులు యువతి, ఆమె ప్రియుడిని హత్య చేసి మృతదేహాలను బావిలో పడేసిన ఘటన రాజ్‌కోట్ జిల్లాలో చోటుచేసుకుంది. ఈ సంఘటన స్థానికంగా తీవ్ర కలకలం రేపింది. పోలీసుల వివరాల ప్రకారం ఖత్రానా పోలీస్ స్టేషన్ పరిధికి చెందిన 19 ఏళ్ల నాతి అలియాస్ సోను రబారీ, 21 ఏళ్ల నవీన్ జీవాభాయ్ రబారీ ప్రేమించుకున్నారు. ఫిబ్రవరి 3న ఈ ఇద్దరూ కనిపించకుండా పోవడంతో కుటుంబ సభ్యులు మిస్సింగ్ ఫిర్యాదు చేశారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసిన పోలీసులు దర్యాప్తు ప్రారంభించారు. దర్యాప్తులో ఈ ఇద్దరి మధ్య ప్రేమ సంబంధం ఉన్నట్లు తెలిసింది. అయితే ఆ సంబంధాన్ని యువతి కుటుంబం తీవ్రంగా వ్యతిరేకించినట్లు పోలీసులు గుర్తించారు. ప్రేమను ముగించాలని కుటుంబ సభ్యులు పలుమార్లు హెచ్చరించినప్పటికీ లవారు అంగీకరించకపోవడంతో ఘోర నిర్ణయం తీసుకున్నట్లు వెల్లడైంది. ఫిబ్రవరి 3న యువతి తండ్రి, మేనల్లుడు కలిసి ఆ జంటను ఖంభాలా గ్రామానికి తీసుకెళ్లారు. అక్కడ యువతి తల్లి, సోదరుడితో కలిసి వారిద్దరి గొంతు నొక్కి హత్య చేసినట్లు పోలీసులు తెలిపారు. అనంతరం సమీపంలోని బావిలో మృతదేహాలను పడేశారని చెప్పారు. నెల రోజుల తర్వాత యువతి తండ్రి ఈ నేరాన్ని ఒప్పుకోవడంతో అగ్నిమాపక సిబ్బంది సహాయంతో బావి నుంచి మృతదేహాలను వెలికి తీశారు. ఈ కేసులో యువతి తల్లిదండ్రులు, మేనల్లుడు, మైనర్ అయిన సోదరుడిని పోలీసులు అరెస్ట్ చేసి దర్యాప్తు కొనసాగిస్తున్నారు.




# ఇందిరమ్మ ఇళ్ల గృహ ప్రవేశ కార్యక్రమంలో
## ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి పాల్గొన్నారు



(మన ప్రజాప్రతిని మార్చి 15):సిద్దిపేట జిల్లా మిరుదొడ్డి మండలం అందె గ్రామంలో నిర్మించిన ఇందిరమ్మ ఇళ్ల నూతన గృహ ప్రవేశ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో దుబ్బాక శాసనసభ్యులు కొత్త ప్రభాకర్ రెడ్డి మరియు రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య పాల్గొన్నారు.ఈ సందర్భంగా లబ్ధిదారుల కొత్త ఇళ్లలో గృహ ప్రవేశం నిర్వహించి వారికి శుభాకాంక్షలు తెలిపారు. పేదలకు గృహ సౌకర్యం కల్పించడం ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని వారు పేర్కొన్నారు. ఇందిరమ్మ ఇళ్ల పథకం ద్వారా అర్హులైన కుటుంబాలు సొంత ఇంటి కలను నెరవేర్చుకుంటున్నాయని తెలిపారు.ఈ కార్యక్రమంలో మండలంలోని సర్పంచులు, ప్రజా ప్రతినిధులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు మరియు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# గ్రామాన్ని శుభ్రంగా ఉంచే చేతులకు గౌరవం
## సూరంపల్లిలో సఫాయి కార్మికుల సన్మానం

### "సఫాయి కార్మికులకు నిత్యవసర వస్తువులు అందజేత""

(మన ప్రజాప్రతిని మార్చ్ 15):తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా సిద్దిపేట జిల్లా దౌల్తాబాద్ మండలం సూరంపల్లి గ్రామంలో సఫాయి కార్మికులకు ఘనంగా సన్మాన కార్యక్రమం సర్పంచ్ గంగాధరి స్వప్న స్వామి నిర్వహించారు.గ్రామ పరిశుభ్రతను కాపాడుతూ ప్రజలకు ఆరోగ్యకరమైన వాతావరణాన్ని అందించడంలో కీలక పాత్ర పోషిస్తున్న సఫాయి కార్మికుల సేవలను గుర్తిస్తూ ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా గ్రామంలోని సఫాయి కార్మికులకు చేతులకు రక్షణగా ఉపయోగపడే గ్లౌజులు, సబ్బులు, సరఫరా కొబ్బరి నూనె తదితర అవసరమైన వస్తువులను అందజేశారు. రోజువారీగా శ్రమించి గ్రామాన్ని పరిశుభ్రంగా ఉంచుతున్న కార్మికులకు గౌరవం తెలియజేయడం ప్రతి ఒక్కరి బాధ్యత అని నిర్వాహకులు పేర్కొన్నారు.ఈ సందర్భంగా ఉపసర్పంచ్ తాటి సాయి మాట్లాడుతూ గ్రామ అభివృద్ధి, పరిశుభ్రతలో సఫాయి కార్మికుల పాత్ర అత్యంత ముఖ్యమని తెలిపారు. వారు ప్రతిరోజూ కష్టపడి గ్రామ వీధులను శుభ్రంగా ఉంచుతూ ప్రజల ఆరోగ్యాన్ని కాపాడుతున్నారని అన్నారు. గ్రామాన్ని పచ్చగా, పరిశుభ్రంగా ఉంచడంలో వారి సేవలు ఎప్పటికీ మరువలేనివని పేర్కొన్నారు. ప్రభుత్వం చేపట్టిన ప్రజా పాలన కార్యక్రమాలు గ్రామాభివృద్ధికి దోహదపడుతున్నాయని ఆయన అన్నారు. కార్యక్రమంలో గ్రామ పెద్దలు, వార్డ్ సభ్యులు మరియు గ్రామస్తులు పాల్గొని సఫాయి కార్మికులను అభినందించారు. కార్యక్రమంలో బొల్లం సత్తవ్వ, బొల్లం రాజేష్, గంగాధరి దుర్గయ్య, , ముత్యాల నరసవ్వ సత్తయ్య, బండి శ్రీలత తిరుపతి, ప్రజలు తొడంగి బిక్షపతి ముత్యాల రాములు,తదితరులు పాల్గొన్నారు. గ్రామంలో ఇలాంటి కార్యక్రమాలు నిర్వహించడం ద్వారా శ్రమజీవులకు గౌరవం ఇవ్వడమే కాకుండా సమాజంలో వారి సేవల పట్ల గౌరవ భావన పెరుగుతుందని గ్రామస్తులు అభిప్రాయం వ్యక్తం చేశారు.




# మత సామరస్యానికి ప్రతీక ఇఫ్తార్ విందు సి హెచ్ శ్రీనివాస్ రెడ్డి



మన ప్రజా ప్రతినిధి తెలుగు దిన పత్రిక మెదక్ జిల్లా చేగుంట మార్చ్ 15,:పవిత్ర రంజాన్ మాసంలో ఉపవాస దీక్షలో ఉండే ముస్లిం సోదరుల కోసం ఏర్పాటు చేసే ఇఫ్తార్ విందు ఆత్మీయత, మత సామరస్యానికి ప్రతీక అని దుబ్బాక కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ సి హెచ్ శ్రీనివాస్ రెడ్డి అన్నారు.చేగుంట మండలం లోని వడియారం గ్రామం లో కాంగ్రెస్ నాయకులు మొహమ్మద్ నదీమ్ ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందులో సి హెచ్ శ్రీనివాస్ రెడ్డి పాల్గొన్నారు. సామూహిక నమాజ్ అనంతరం ఉపవాస దీక్ష చేపట్టినలముస్లిం సోదరులకు ఫలహారాలు తినిపించి,ఉపవాస దీక్ష విడిపించారు.ఈ సందర్భంగా శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ ఇఫ్తార్ విందులో పాల్గొనడం ఎంతో సంతోషకరంగా ఉందని , రంజాన్ మాస విశిష్టతను కొనియాడారు, అన్ని మతాలు చెప్పేది ఒకటేనని మనుషులంతా సమానమని, సమాజంలో సోదర భావంతో కలిగి ఉండాలన్నారు, ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ సాయి కుమార్ గౌడ్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు వడ్ల నవీన్ కుమార్, ఉపాధ్యక్షులు మాసాయిపేట శ్రీనివాస్, మార్కెట్ కమిటీ అధ్యక్షులు తాడేం వెంగలరావు, మార్కెట్ కమిటీ డైరెక్టర్ లు మొహమ్మద్ ముజామిల్, అన్నం ఆంజనేయులు, బల్ రెడ్డి,మొహమ్మద్ నదీమ్ హోసేన అలీ, వాసీం, అర్బాజ్, తంసియిన్, ఎజాజ్,మోహన్ నాయక్,వివిధ గ్రామాల సర్పంచ్ లు, ఉపసర్పంచ్ లు,వార్డ్ మెంబెర్స్ సినియర్ నాయకులు పాల్గొన్నారు.

# సీబీఎస్సీ కీలక నిర్ణయం

**-పశ్చిమాసియా దేశాల్లో 12వ తరగతి పరీక్షలు రద్దు**
**-యుద్ధ పరిస్థితుల నేపథ్యంలో విద్యార్థుల భద్రతకు ప్రాధాన్యం**
**-కొత్త తేదీలను త్వరలో ప్రకటించనున్న బోర్డు**

డెస్క్, మార్చి 15 (మనప్రజాప్రతినిధి): పశ్చిమాసియా ప్రాంతంలో కొనసాగుతున్న ఉద్రిక్త పరిస్థితుల నేపథ్యంలో సీబీఎస్సీ కీలక నిర్ణయం తీసుకుంది. మార్చి 16 నుంచి జరగాల్సిన 12వ తరగతి బోర్డు పరీక్షలను ఆ ప్రాంతంలోని పలు దేశాల్లో పూర్తిగా రద్దు చేస్తున్నట్లు సెంట్రల్ బోర్డ్ ఆఫ్ సెకండరీ ఎడ్యుకేషన్ ప్రకటించింది. విద్యార్థుల భద్రతను దృష్టిలో ఉంచుకుని ఈ నిర్ణయం తీసుకున్నట్లు బోర్డు తెలిపింది. ప్రస్తుతం ఇరాన్, అమెరికా, ఇజ్రాయెల్ మధ్య పెరిగిన ఉద్రిక్త పరిస్థితుల కారణంగా పశ్చిమాసియా దేశాల్లో భద్రతా పరిస్థితులు అనిశ్చితంగా మారాయి. ఈ

3



మన ప్రజాప్రతినిధి దినపత్రిక

సోమవారం మార్చి 16 2026



# సీబీఎస్సీ కీలక నిర్ణయం...




నేపథ్యంలో బహ్రెయిన్, ఇరాన్, కువైట్, ఒమన్, ఖతార్, సౌదీ అరేబియా, యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్ దేశాల్లో నిర్వహించాల్సిన 12వ తరగతి పరీక్షలను సీబీఎస్సీ రద్దు చేసింది. ఈ దేశాల్లో ఉన్న 150కు పైగా సీబీఎస్సీ అనుబంధ పాఠశాలల్లో చదువుతున్న వేలాది మంది విద్యార్థుల భద్రతను దృష్టిలో ఉంచుకుని ఈ నిర్ణయం తీసుకున్నట్లు బోర్డు స్పష్టం చేసింది. మార్చి 16 నుంచి ఏప్రిల్ 10 వరకు జరగాల్సిన మిగిలిన అన్ని పరీక్షలను రద్దు చేస్తున్నట్లు సర్క్యులర్‌లో పేర్కొంది. ఫలితాల ప్రకటనకు సంబంధించిన విధానాన్ని త్వరలో ప్రత్యేకంగా వెల్లడిస్తామని సీబీఎస్సీ పరీక్షల నియంత్రణ అధికారి సంయమ్ భరద్వాజ్ తెలిపారు. ఇప్పటికే ఫిబ్రవరి 17 నుంచి 28 వరకు జరిగిన పరీక్షలు విజయవంతంగా పూర్తయ్యాయని, తరువాత ప్రారంభమైన యుద్ధ పరిస్థితుల కారణంగా మార్చి 1 నుంచి జరగాల్సిన పరీక్షలను పలు దఫాలుగా వాయిదా వేసిన తర్వాత చివరకు రద్దు చేయాలని నిర్ణయించినట్లు బోర్డు వెల్లడించింది.

# హెలిప్యాడ్‌లోకి ఆవు.. అధికారుల్లో గందరగోళం

**-సీఎం హెలికాప్టర్ ల్యాండింగ్‌కు ముందు ఊహించని ఘటన**
**-భద్రతా సిబ్బందిని పరుగులు పెట్టించిన ఆవు**
**-సోషల్ మాధ్యమాల్లో వైరల్ అయిన వీడియో**





బీహార్, మార్చి 15 (మనప్రజాప్రతినిధి): బీహార్ రాష్ట్రంలో ముఖ్యమంత్రి హెలికాప్టర్ ల్యాండింగ్‌కు ముందు చోటుచేసుకున్న ఓ విచిత్ర ఘటన సోషల్ మాధ్యమాల్లో వైరల్‌గా మారింది. ముఖ్యమంత్రి నితీష్ కుమార్ కార్యక్రమం కోసం బెగుసరాయ్ జిల్లాకు రావాల్సి ఉండగా హెలిప్యాడ్ వద్ద భద్రతా ఏర్పాట్లు జరుగుతున్న సమయంలో ఒక ఆవు అకస్మాత్తుగా లోపలికి ప్రవేశించడం కలకలం రేపింది. సమృద్ధి యాత్రలో భాగంగా ముఖ్యమంత్రి హెలికాప్టర్‌లో బెగుసరాయ్‌లోని పారిశ్రామిక ప్రాంత అభివృద్ధి సంస్థ ప్రాంగణానికి రావాల్సి ఉంది. ఈ నేపథ్యంలో అధికారులు హెలిప్యాడ్ వద్ద కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు చేశారు. పోలీసులు, ఇతర అధికారులు హెలికాప్టర్ రాక కోసం వేచి ఉన్న సమయంలో ఊహించని సంఘటన జరిగింది. ఎక్కడి నుంచి వచ్చిందో తెలియని ఒక ఆవు ఒక్కసారిగా బారికేడ్లు దాటి హెలిప్యాడ్ ప్రాంతంలోకి ప్రవేశించింది. ఆవు వేగంగా అక్కడి ప్రాంగణంలో పరుగులు తీయడంతో భద్రతా సిబ్బంది కంగారు పడ్డారు. ఆవును బయటకు పంపేందుకు పోలీసులు ప్రయత్నించగా కొంతసేపు అక్కడ గందరగోళ పరిస్థితి నెలకొంది. కొంతసేపటి తర్వాత ఆవు అక్కడి నుంచి బయటకు వెళ్లిపోవడంతో అధికారులు ఊపిరి పీల్చుకున్నారు. ఈ ఘటనలో ఎవరికి ఎలాంటి ప్రమాదం జరగలేదు. ముఖ్యమంత్రి రాకకు ముందే పరిస్థితి సాధారణంగా మారింది. అయితే ఈ సంఘటనకు సంబంధించిన వీడియో ప్రస్తుతం సోషల్ మాధ్యమాల్లో వైరల్ అవుతూ విస్తృతంగా చర్చకు దారితీస్తోంది.

# ప్రజాప్రతినిధిపత్రిక క్యాలెండర్ ఘనంగా ఆవిష్కరణ చేసిన శ్రీ జగన్మోహిని కేశవ స్వామి ఆలయం ఈవో వెంకటరమణమూర్తి



**ప్రభుత్వానికి ప్రజలకి వారధిగా ప్రజా సమస్యలపై ఎప్పటికప్పుడు ప్రభుత్వానికి తెలియజేయడం లో ప్రింట్ మీడియా ఎలక్ట్రాన్ మీడియా కీలకమైన పాత్ర పోషిస్తుంది మనప్రజాప్రతినిధి పత్రిక ప్రజాప్రతినిధి టీవీ ఛానల్ కు అభినందనలు తెలిపిన జగన్మోహిని కేశవ స్వామి ఆలయం ఈవో వెంకటరమణమూర్తి**

మనప్రజాప్రతినిధి//కొత్తపేట నియోజకవర్గం:డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా కొత్తపేట నియోజకవర్గ ర్యాలీ గ్రామం శ్రీ జగన్మోహిని కేశవ స్వామి ఆలయం ఈవో వెంకటరమణమూర్తి చేతులు మీదుగా ప్రజాప్రతినిధి పత్రిక, ప్రజాప్రతినిధి టీవీ ఛానల్ క్యాలెండర్ ఆవిష్కరణ చేయడం జరిగింది అనంతరం వారు మాట్లాడుతూ అతి తక్కువ సమయంలో ప్రజా సమస్యలపై నిరంతరం ప్రభుత్వానికి ప్రజలకు వారధిగా సమాజంలో జరుగుతున్న వాస్తవ పరిణామాలు ఎప్పటికప్పుడు వెలకి తీస్తూ అక్రమాలు,అన్యాయాలపై నిజాని నిర్భయంగా రాస్తూ అతి తక్కువ కాలంలోనే ప్రజాదారణ పొందినా ప్రజాప్రతినిధి పత్రిక అని వారు కొనియాడారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు ఆలయం కమిటీ వారు తదితరులు పాల్గొన్నారు.



# ఎల్పీజీ కొరతతో పాఠశాలలో విచిత్ర ఘటన

**-మధ్యాహ్న భోజనం బదులు పానీపూరీలు వడ్డింపు**
**-సోషల్ మాధ్యమాల్లో వైరల్ అయిన వీడియో**
**-పోషకాహారం అంశంపై చర్చలు**



పశ్చిమ బెంగాల్, మార్చి 15 (డిజైనర్ టెక్ గురు ప్రతినిధి): ఎల్పీజీ కొరత ప్రభావం దేశవ్యాప్తంగా పలు రంగాలపై పడుతున్న నేపథ్యంలో పశ్చిమ బెంగాల్‌లోని ఒక ప్రభుత్వ పాఠశాలలో జరిగిన ఘటన చర్చనీయాంశంగా మారింది. సాధారణంగా విద్యార్థులకు మధ్యాహ్న భోజన పథకం కింద అన్నం, కూరలు వడ్డించాల్సి ఉండగా గ్యాస్ కొరత కారణంగా విద్యార్థులకు పానీపూరీలు అందించడం సంచలనంగా మారింది. దీనికి సంబంధించిన వీడియో సామాజిక మాధ్యమాల్లో విస్తృతంగా వైరల్ అవుతోంది. పాఠశాలల్లో అమలవుతున్న మధ్యాహ్న భోజన పథకం ప్రకారం విద్యార్థులకు ప్రతిరోజూ వేడి ఆహారం అందిస్తుంటారు. సాధారణంగా పాఠశాల ప్రాంగణంలోనే వంటచేసి పిల్లలకు భోజనం వడ్డిస్తారు. అయితే ఇటీవల ఎల్పీజీ సిలిండర్ల కొరత ఏర్పడటంతో కొన్నిచోట్ల వంట చేయడం కష్టంగా మారింది. ఈ నేపథ్యంలో పశ్చిమ బెంగాల్‌లోని భద్రకాళి ప్రాంతంలోని ఒక ప్రభుత్వ పాఠశాలలో కూడా ఇదే సమస్య ఎదురైంది. గ్యాస్ అందుబాటులో లేకపోవడంతో సాధారణ మధ్యాహ్న భోజనం వండలేకపోయారు. దీంతో విద్యార్థులకు తక్కువ గ్యాస్‌తో సిద్ధం చేయగలిగే పానీపూరీలు అందించారు. విడుదలైన వీడియోలో పిల్లలు వరుసగా నిలబడి తమ ప్లేట్లలో పానీపూరీలు తీసుకుంటున్న దృశ్యాలు కనిపిస్తున్నాయి. ఈ వీడియోను అక్కడి ఒక ఉపాధ్యాయుడు సామాజిక మాధ్యమాల్లో పంచుకోవడంతో అది వేగంగా వ్యాప్తి చెందింది. కొందరు పిల్లలకు ఏదో ఒక ఆహారం అందించడం మంచిదని అభిప్రాయం వ్యక్తం చేస్తుండగా, మరికొందరు ఇది సరైన పోషకాహారం కాదని విమర్శిస్తున్నారు. ఈ ఘటనతో ఎల్పీజీ కొరత ప్రభావం సాధారణ ప్రజల జీవితాలపై ఎలా పడుతుందో స్పష్టంగా కనిపిస్తున్నదని విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు.

# నూతన క్యాలెండర్ ఆవిష్కరించిన మందేశ్వర శనీశ్వర స్వామి దేవాలయం సూపర్డెంట్ వెంకటేశ్వరరావు

**ప్రభుత్వానికి ప్రజలకి వారధిగా ప్రజా సమస్యలపై ఎప్పటికప్పుడు ప్రభుత్వానికి తెలియజేయడం లో ప్రింట్ మీడియా ఎలక్ట్రాన్ మీడియా కీలకమైన పాత్ర పోషిస్తుంది మనప్రజాప్రతినిధి పత్రిక ప్రజాప్రతినిధి టీవీ ఛానల్ కు అభినందనలు తెలిపిన మందేశ్వర శనీశ్వర స్వామి దేవాలయం సూపర్డెంట్ వెంకటేశ్వరరావు**



మనప్రజాప్రతినిధి//కొత్తపేట నియోజకవర్గం:డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా కొత్తపేట నియోజకవర్గం మందపల్లి గ్రామం శ్రీ మందేశ్వర శనీశ్వర స్వామి దేవాలయం సూపర్డెంట్ వెంకటేశ్వరరావు వారిచే ఘనంగా క్యాలెండర్ ఆవిష్కరణ చేశారు వారు మాట్లాడుతూ అధికారులకు ప్రజలకు వారిదిగా పనిచేస్తున్న విలేకరులు సమాచారాన్ని తెలియజ ేయడంలో ముందస్తు ఉంటారని, ప్రజా సమస్యలపై ప్రశ్నించే విధంగా వార్తా సమస్యలను నిష్పక్షపాతంగా ప్రజలకు చేరవేయడంలో వారిదిలా పనిచేస్తారు ప్రజాసమలపై స్పందిస్తూ, నేడు అధికారులపై తమ గళాన్ని ప్రశ్నిస్తున్న ప్రజాప్రతినిధి దినపత్రిక క్యాలెండర్ ఆవిష్కరించడం చాలా సంతోషంగా ఉందని ఆయన అన్నారు.. ఈ కార్యక్రమంలో ఆలయకమిటీ వారు తదితరులు పాల్గొన్నారు.

# అస్సాంలో ఆరోగ్య రంగానికి భారీ ప్రోత్సాహం

**-2,092 కోట్ల ఆరోగ్య ప్రాజెక్టులకు శ్రీకారం**
**-వాయువ్య భారతంలో వైద్య సేవలకు కొత్త దిశ**
**-రాష్ట్ర అభివృద్ధికి కీలక అడుగుగా అభివర్ణించిన అమిత్ షా**




గువాహటి, మార్చి 15 (మనప్రజాప్రతినిధి): అస్సాం రాష్ట్రంలో ఆరోగ్య రంగాన్ని మరింత బలోపేతం చేయడానికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చేపడుతున్న చర్యలు వేగం పుంజుకుంటున్నాయని కేంద్ర హోంమంత్రి అమిత్ షా తెలిపారు. రాష్ట్రంలో ఆధునిక వైద్య సదుపాయాలను అభివృద్ధి చేసే దిశగా రూ.2,092 కోట్ల విలువైన పలు ఆరోగ్య ప్రాజెక్టులను ప్రారంభించడం మరియు వాటికి శంకుస్థాపన చేయడం జరిగిందని ఆయన వెల్లడించారు. ఈ ప్రాజెక్టులు వాయువ్య భారతదేశంలో వైద్య సేవలను మరింత విస్తరించే దిశగా కీలకంగా నిలుస్తాయని ఆయన పేర్కొన్నారు. అస్సాం రాష్ట్రం ఆరోగ్య సేవల రంగంలో వేగంగా అభివృద్ధి చెందుతూ వాయువ్య భారతానికి వైద్య కేంద్రంగా మారుతోందని అమిత్ షా పేర్కొన్నారు. ఆధునిక సాంకేతికతతో కూడిన ఆసుపత్రులు, వైద్య పరికరాలు, నూతన ఆరోగ్య సదుపాయాల ఏర్పాటు ద్వారా ప్రజలకు అత్యాధునిక వైద్య సేవలు అందేలా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. రాష్ట్రంలోని దూర ప్రాంతాల ప్రజలకు కూడా మెరుగైన చికిత్స అందే విధంగా వైద్య మౌలిక వసతులను విస్తరించేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని ఆయన అన్నారు.ఈ భారీ ఆరోగ్య ప్రాజెక్టులు అమలులోకి రావడానికి రాష్ట్ర ముఖ్యమంత్రి హిమంత బిశ్వ శర్మ కృషి ముఖ్యమని ఆయన ప్రశంసించారు. రాష్ట్ర ప్రజలకు అత్యాధునిక వైద్య సేవలు అందించాలనే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తోందని ఆయన అన్నారు. ఆరోగ్య రంగంలో పెట్టుబడులు పెరగడం వల్ల ప్రజలకు మెరుగైన చికిత్స మాత్రమే కాకుండా వైద్య రంగంలో కొత్త అవకాశాలు కూడా ఏర్పడతాయని తెలిపారు. అస్సాం అభివృద్ధి పథంలో వేగంగా ముందుకు సాగుతోందని, మౌలిక సదుపాయాలు, ఆరోగ్యం, విద్య వంటి రంగాల్లో పెద్ద ఎత్తున ప్రాజెక్టులు అమలవుతున్నాయని అమిత్ షా పేర్కొన్నారు. రాష్ట్రాన్ని అభివృద్ధి కేంద్రంగా తీర్చిదిద్దే లక్ష్యంతో ప్రభుత్వం అనేక కార్యక్రమాలు చేపడుతోందని చెప్పారు. ఈ ప్రాజెక్టుల ద్వారా రాష్ట్ర ప్రజలకు మెరుగైన ఆరోగ్య సేవలు అందుతాయని, అస్సాం అభివృద్ధికి ఇది కీలక మైలురాయిగా నిలుస్తుందని ఆయన పేర్కొన్నారు.

# జగ్గారెడ్డి ఆధ్వర్యంలో సంగారెడ్డి లో ఘనంగా ఇఫ్తార్ విందు





సంగారెడ్డి మార్చి 15 (మన ప్రజాప్రతినిధి): హాజరైన మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి, దామోదర్ రాజనర్సింహ, ఎంపి సురేష్ శెట్కార్జగ్గారెడ్డి మా అందరి అభిమాన లీడర్- కోమటి రెడ్డి వెంకట్ రెడ్డిజగ్గన్న మానవత్వం ఉన్న మనిషి- ఉత్తమ్ కుమార్ రెడ్డిముస్లిం సోదరులకు నా శుభాకంక్షలు- దామోదర్ రాజనర్సింహ రంజాన్ మాసం సందర్భంగా ముస్లిం సోదరులకు శుభాకాంక్షలు తెలిపిన మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి, దామోదర్ రాజనర్సింహ, ఎంపి సురేష్ షెట్కార్ జగ్గారెడ్డిలు

# నెల రోజుల్లో కాల్వ పనులు పూర్తి చేయకుంటే ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీస్ ముట్టడిస్తాం

## మానకొండూర్ మాజీ ఎమ్మెల్యే రసమయి బాలకిషన్



మన ప్రజాప్రతినిధి/మనకొండూరు తేదీ 15 మార్చ్ :ఇల్లంతకుంట మండలంలోని పలు గ్రామాల్లో పర్యటించిన మానకొండూరు మాజీ ఎమ్మెల్యే రసమయి బాలకిషన్ మీడియా సమావేశంలో మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం వచ్చాక మూడేళ్ళలో కేసీఆర్ సారూ కాళేశ్వరం ప్రాజెక్టు కట్టి మొదటి సారిగా గోదావరి జలాలను అన్నపూర్ణ రిజర్వాయర్ ద్వారా ఇల్లంతకుంట మండలంలో వేలాది ఎకరాలకు సాగునీళ్లు ఇచ్చారు.ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ కు ఏ ప్రాజెక్టులో ఎన్ని నీళ్లున్నాయో తెలియదు..అసలు నీళ్లు ఎక్కడి నుంచి వస్తాయి అనేది ఎమ్మెల్యే కు తెలియదు.కిలోమీటరు కాల్వ కోసం రైతులు ఉద్యమిస్తే అవగాహన లేకుండా మాట్లాడుతున్నారు.రైతులు 19 రోజులు గతేడాది రిలేదీక్ష చేస్తే ఎమ్మెల్యే ఎందుకు పట్టించుకోకుండా ఉన్నారు.ఇప్పుడు మళ్లీ 34 రోజుల నుంచి రైతులు రిలేదీక్ష చేస్తుంటే ఎమ్మెల్యే ఎందుకు స్పందించడం లేదు.ఎమ్మెల్యే అవగాహన లేకుండా మాట్లాడుతూ భూసేకరణ జరగలేదని మాట్లాడుతున్నారు...భూసేకరణ జరుగకుంటే 3.19 కోట్ల ఎస్టిమేషన్ ఎలా వేశారు.ఎమ్మెల్యే సోయి లేకుండా మాట్లాడుతున్నారు.గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలోనే ఎల్ ఎం6 కెనాల్ నిర్మాణం కోసం ఫారెస్ట్ క్లియరెన్స్ తెచ్చి... కేటీఆర్ సహాకారంతో బోటిమీదపల్లి నుంచి మేఘా కంపెనీ ద్వారా పైపులైన్ వేసి ఎల్ఎం6 కెనాల్ నిర్మాణం చేయడం జరిగింది. రంగనాయక సాగర్ ఆర్డి3 ఎల్ఎం6 కెనాల్ నిర్మాణం ఇప్పటికైనా ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ పూర్తి చేయించాలి.ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ మీ కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన ఆరు గ్యారెంటీ లు అమలు చేయకుంటే ప్రజలు మీకు బడితే పూజ చేయడం ఖాయం.ప్రాజెక్టులలో పుష్కలంగా నీళ్లున్న కూడా కాల్వల ద్వారా నీళ్లు ఇప్పించి దమ్ము లేని ఎమ్మెల్యే కవ్వంపల్లి.నెల రోజుల్లోగా కాల్వ పనులు చేయకుంటే ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం ఎదుట మేమే దీక్ష చేస్తాం.ఈ కార్యక్రమంలో జడ్పీ మాజీ వైస్ చైర్మన్ సిద్ధం వేణు, నాయకులు గోడిశెల జితేందర్, సావనపల్లి అనిల్, సాదుల్, కూనబోయిన రఘు,గొట్టిపర్తి అంజయ్య,తదితరులు పాల్గొన్నారు.

# చికిత్స పేరుతో అసభ్య ప్రవర్తన ఆరోపణ

**-జ్వరంతో వచ్చిన యువతిపై డాక్టర్ అనుచిత ప్రవర్తన**
**-భయంతో భర్తకు వాట్సాప్‌లో సమాచారం ఇచ్చిన బాధితురాలు**
**-ఆగ్రహంతో డాక్టర్‌పై దాడి చేసిన కుటుంబ సభ్యులు**



మహబూబాబాద్, మార్చి15 (మనప్రజాప్రతినిధి): మహబూబాబాద్ జిల్లాలోని తొర్రూరు పట్టణంలో ఒక ప్రైవేట్ ఆస్పత్రిలో జరిగిన ఘటన స్థానికంగా కలకలం రేపింది. జ్వరంతో చికిత్స కోసం ఆస్పత్రికి వచ్చిన యువతిపై డాక్టర్ అసభ్యంగా ప్రవర్తించాడని ఆరోపణలు రావడంతో ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. ఈ ఘటనకు సంబంధించి యువతి కుటుంబ సభ్యులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేయడంతో ఆస్పత్రి వద్ద కొంతసేపు ఉద్రిక్తత నెలకొంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం 21 ఏళ్ల యువతి జ్వరంతో బాధపడుతూ చికిత్స కోసం తొర్రూరులోని ఒక ప్రైవేట్ ఆస్పత్రికి వెళ్లింది. అక్కడ డాక్టర్ కిరణ్ కుమార్ ఆమెను పరీక్షించి ఇంజక్షన్ ఇచ్చినట్లు సమాచారం. అయితే ఇంజక్షన్ ఇచ్చిన తర్వాత డాక్టర్ తనతో అనుచితంగా ప్రవర్తించాడని యువతి ఆరోపించింది. ఈ ఘటనతో తీవ్ర భయానికి గురైన ఆమె వెంటనే తన భర్తకు వాట్సాప్ ద్వారా సమాచారం పంపినట్లు తెలిసింది.యువతి పంపిన సమాచారంతో ఆమె భర్తతో పాటు కుటుంబ సభ్యులు వెంటనే ఆస్పత్రికి చేరుకున్నారు. ఈ విషయంపై డాక్టర్‌ను ప్రశ్నించగా ఆయన సరైన సమాధానం ఇవ్వలేదని, నిర్లక్ష్యంగా స్పందించాడని బాధితుల బంధువులు ఆరోపిస్తున్నారు. దీంతో ఆగ్రహానికి గురైన కుటుంబ సభ్యులు డాక్టర్‌పై దాడి చేసి దేహశుద్ధి చేసినట్లు సమాచారం. ఈ ఘటనతో ఆస్పత్రి వద్ద కొంతసేపు ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. సమాచారం అందుకున్న పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని పరిస్థితిని అదుపులోకి తీసుకున్నారు. ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించినట్లు పోలీసులు తెలిపారు. బాధితురాలి వాంగ్మూలం నమోదు చేసి, ఆస్పత్రిలో పనిచేస్తున్న సిబ్బంది నుంచి కూడా వివరాలు సేకరిస్తున్నట్లు సమాచారం. ఈ ఘటనపై పూర్తి వివరాలు సేకరించి తగిన చర్యలు తీసుకుంటామని పోలీసులు వెల్లడించారు.

# అన్ని మతాలు కలిసి రాష్ట్ర అభివృద్ధికి కృషి చేయాలి

**-ఇఫ్తార్ విందులో సీఎం పిలుపు**
**-మైనారిటీల సంక్షేమానికి ప్రభుత్వం కట్టుబాటు**
**-ఎల్బీ స్టేడియంలో ఘనంగా రంజాన్ ఇఫ్తార్ విందు**






హైదరాబాద్, మార్చి 15 (మనప్రజాప్రతినిధి): రాష్ట్రంలో అన్ని మతాలకు చెందిన ప్రజలు కలిసికట్టుగా సోదరభావంతో జీవిస్తూ తెలంగాణను అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్లాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పిలుపునిచ్చారు. పవిత్ర రంజాన్ మాసం సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వ మైనారిటీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో హైదరాబాద్ ఎల్బీ స్టేడియంలో నిర్వహించిన ఇఫ్తార్ విందులో ముఖ్యమంత్రి పాల్గొని ముస్లిం సోదరులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ రంజాన్ మాసం కేవలం ఒక పండుగ మాత్రమే కాకుండా విలువలను గుర్తుచేసే పవిత్ర సమయం అని పేర్కొన్నారు. నెల రోజులపాటు ఆత్మశుద్ధితో జీవిస్తూ ఇతరులకు సహాయం చేయడం, పరస్పర సత్సంబంధాలను కొనసాగించడం రంజాన్ మాసం యొక్క గొప్పతనమని ఆయన అన్నారు. సమాజంలో ఐక్యత, సఖ్యత పెంపొందించడంలో ఈ పండుగ ముఖ్య పాత్ర పోషిస్తుందని పేర్కొన్నారు. రాష్ట్రంలో మైనారిటీల అభ్యున్నతికి ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని ముఖ్యమంత్రి తెలిపారు. మైనారిటీలకు అవకాశాలు కల్పించేందుకు అనేక చర్యలు తీసుకున్నామని చెప్పారు. మాజీ క్రికెటర్ అజారుద్దీన్‌కు మంత్రి పదవి, షబ్బీర్ అలీకి ప్రభుత్వ సలహాదారుగా బాధ్యతలు అప్పగించినట్లు గుర్తుచేశారు. అలాగే క్రికెటర్ సిరాజ్, బాక్సింగ్ ఛాంపియన్ నిఖత్ జరీన్‌లకు డీఎస్పీ ఉద్యోగాలు ఇవ్వడంతో పాటు ఆర్థిక సహాయం అందించినట్లు పేర్కొన్నారు.రాష్ట్రంలో మైనారిటీలకు ప్రాధాన్యం ఇచ్చే విధంగా ఎనిమిది మంది మైనారిటీ నాయకులను వివిధ కార్పొరేషన్లకు చైర్మన్లుగా నియమించినట్లు సీఎం వెల్లడించారు. విద్యా రంగంలో కూడా మైనారిటీలకు అవకాశాలు కల్పిస్తూ ఇంటిగ్రేటెడ్ హాస్టళ్లలో ప్రత్యేక సౌకర్యాలు అందిస్తున్నామని తెలిపారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాల్లో మైనారిటీలకు కూడా సమాన అవకాశాలు కల్పిస్తున్నామని పేర్కొన్నారు. ఈ రంజాన్ పండుగ ప్రజల్లో సఖ్యత, సోదరభావం పెంపొందించాలని ముఖ్యమంత్రి ఆకాంక్షించారు. హిందువులు, ముస్లింలు, సిక్కులు, క్రిస్టియన్లు అందరూ కలిసి మత సామరస్యంతో రాష్ట్ర అభివృద్ధి కోసం పనిచేయాలని పిలుపునిచ్చారు. తెలంగాణ రాష్ట్రం మనందరిదని, అందరం కలిసి కష్టపడితేనే రాష్ట్రం మరియు దేశం అభివృద్ధి దిశగా ముందుకు సాగుతాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో పలువురు మంత్రులు, ప్రజాప్రతినిధులు, ముస్లిం మతపెద్దలు, మైనారిటీ సోదరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.




# రైతు భరోసా నిధుల విడుదలకు సిద్ధం



హైదరాబాద్, మార్చి 15 (మనప్రజాప్రతినిధి): తెలంగాణ రైతులకు రాష్ట్ర ప్రభుత్వం మరో శుభవార్త అందించింది. ప్రభుత్వం అమలు చేస్తున్న రైతు భరోసా పథకం కింద తొలి విడత నిధులను ఈ నెల 22న విడుదల చేయాలని నిర్ణయించింది. సిద్దిపేట జిల్లా నర్మెట్టలో నిర్వహించే కార్యక్రమంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బటన్ నొక్కి రైతుల ఖాతాల్లో నిధులను జమ చేయనున్నారు. రైతులకు ఆర్థిక సహాయం త్వరగా అందేలా ప్రభుత్వం ప్రత్యేక ఏర్పాట్లు చేస్తోంది. రైతు భరోసా నిధుల విడుదలపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, ఉన్నతాధికారులు పాల్గొన్నారు. రైతులకు ఆర్థిక సహాయం సమయానికి అందేలా విడతల వారీగా నిధులు విడుదల చేయాలని ప్రభుత్వం నిర్ణయించినట్లు అధికారులు తెలిపారు. మొదటి విడతలో సుమారు 70 లక్షల మంది రైతుల ఖాతాల్లో రూ.3,590 కోట్లను ప్రభుత్వం జమ చేయనుంది. ఒక ఎకరం వరకు భూమి ఉన్న రైతులకు ఈ విడతలో రైతు భరోసా నిధులు అందనున్నాయి. నిధులు నేరుగా రైతుల బ్యాంక్ ఖాతాల్లోకి జమ అయ్యేలా అవసరమైన అన్ని ఏర్పాట్లు పూర్తిచేసినట్లు అధికారులు వెల్లడించారు.మొదటి విడత విడుదలైన 20 రోజుల తర్వాత రెండో విడత నిధులను విడుదల చేయనున్నారు. ఈ దశలో సుమారు రూ.2,650 కోట్లను రైతుల ఖాతాల్లోకి బదిలీ చేయాలని ప్రభుత్వం ప్రణాళిక రూపొందించింది. అలాగే ఏప్రిల్ నెలాఖరులోగా మూడో విడత నిధులను కూడా విడుదల చేసి మొత్తం ప్రక్రియను పూర్తి చేయాలని ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుంది. మూడు విడతల్లో కలిపి దాదాపు రూ.9,000 కోట్ల రైతు భరోసా నిధులు రాష్ట్రవ్యాప్తంగా రైతుల ఖాతాల్లోకి చేరనున్నాయి